19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 02 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేదలకు పట్టెడన్నం అందించడానికే సన్నబియ్యం పంపిణీ
- సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం శుభపరిణామం
- సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదలకు పట్టెడన్నం అందించడానికే తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామమని, దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మాజీ

2లో

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

- సీఎం రేవంత్ రెడ్డి మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు
- పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం





**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 1 :** భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకమని,ముఖ్య మంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని,ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు

2లో

### త్వరలోనే నూతన

## రేషన్ కార్డులు మంజూరు చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు నేరుగా పథకాలు
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 1 :** నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఓపెన్ జిమ్, మండలంలో మైతాపూర్ గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దావకాన భవనాన్ని ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. గ్రామంలో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 14 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,గ్రామానికి చెందిన 7గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష5 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. పల్లె దావకాన ఏర్పాటుతో తల్లి పిల్లలకు ,అంటూ రోగాలు,వివిధ పరీక్షలు,టీకాలు వంటి అనేక వ్యాధులకు పల్లె దవాఖానా లో వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. రాష్ట్రంలో 84 లక్షల కుటుంబాలకు జగిత్యాల

2లో

### దేవాలయ నిర్మాణానికి విరాళం

## అందించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్ సిటీ, ఏప్రిల్, 01 :** సమాజ శ్రేయస్సు కోరేవారికి సమాజంలో అత్యుత్తమ స్థానం లభిస్తుందని మరియు సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తినిస్తుందని వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీ లక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడినటు వంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు నిర్మించడం వలన సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని మరియు ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వారు చెప్పారు. వివిఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా చరిత్ర గల దేవాలయాల పునర్నిర్మాణం కోసం కూడా చేయూతనందించిందని తెలుపుతూ ఈ సేవా భావం ప్రక్రియ కొనసాగింపులో భాగంగా నేడు లక్ష్మీపూర్ లో శ్రీ లక్ష్మి దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 1,01,116/- విరాళం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులను సూచిస్తూ సకాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర శరత్ బాబు,కోశాధికారి సిహెచ్. జితేందర్రావు,ప్రసాద్,కిరణ్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తున్న నరేందర్ రెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

## పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 4వ వార్డులో రూ.57.50లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ స్తంభాల పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అనుమతుల మేరకు ఇంటి నిర్మాణాలను చేపట్టాలని, అధికారులు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆదువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ స్పందన, నాయకులు గోలి శ్రీనివాస్, క్యాదాసు నాగయ్య, క్యాదాసు నవీన్, ఈశ్వర్, ఏడిఈ జవహర్ నాయక్, కలీమ్, ఏఈలు సతీష్, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి క్రికెట్ టోర్నమెంట్‌కు పూర్తి స్థాయిలో సహకరిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో నిర్వహించే ప్రెస్ పోలీస్ పొలిటికల్ క్రికెట్ టోర్నమెంట్ కు పూర్తిస్థాయిలో సహకరిస్తామని వివిధ పార్టీల నాయకులైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, రెబల్ రాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగాని అనిల్ గౌడ్, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్, అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలో మేడకొని సాయి, అనవేన కొండయ్య, ముఖ్య సలహాదారు జబ్బార్ ఖాన్ ఆధ్వర్యంలో ఈనెల 4నా ఉదయం ఏడు గంటలకు నిర్వహించే పి పి పి క్రికెట్ టోర్నమెంట్ కు సహకరిస్తామని మంగళవారం విలేకరుల సమావేశంలో అన్నారు. కేవలం కమాన్ పూర్ మండల స్థాయి క్రికెట్ పోటీలను మాత్రమే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని పార్టీల వారు సైతం ఈ క్రికెట్ టోర్నమెంట్ కు తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి మరియు కొండయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏసిపి మడత రమేష్ గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్ ప్రసాద్ రావు కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ రవళి తోపాటు ఇతర పార్టీల నాయకులు హాజరవుతారని అన్నారు. జంగేపల్లి శ్రీనివాస్ ఏలియాస్ గేల్, కొప్పుల సాయి ప్రకాష్, కల్వల రాకేష్, ఇరుగు రాళ్ల కుమార్, పొన్నం నవీన్ పటేల్, మెరుగు కుమార్, మల్యాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పెద్దదిక్కును కోల్పోయాం

**-ప్రభుత్వపరంగా ఆదుకోండి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 :** కుటుంబ పెద్దదిక్కును కోల్పోయాం ప్రభుత్వపరంగా ఆదుకోవాలి అని భూకం నాయుడు కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన బోకం నాయుడు ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం వీవింగ్ మిల్లులో కార్మికుడిగా పని చేసినప్పటికీ అతనికి అచ్చే అటువంటి పాత బకాయిలు ప్రభుత్వం నుంచి ఇదివరకు అందలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత బకాయిలను సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే వారి కుటుంబ సభ్యులకు అందే విధంగా చూడాలని వారి కుటుంబ సభ్యులు, బర్మా కాంది శీకుల సంఘం నాయకులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం. సన్నబియ్యం కార్యక్రమా నికి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంది రాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్టీ రామారావు రూ.2కే కిలో బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారని, 2008లో మాజీ సీఎం రాజ శేఖర్ రెడ్డి తిరిగి రూ.2కే నిరుపేదలకు కిలో బియ్యాన్ని పంపిణీ చేశారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజావినియోగానికి సంబంధించి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. సన్నరకాలను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకాల క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించి అటు రైతులకు అండగా నిలస్తూ, సేకరించిన ధాన్యాన్ని నిరుపేదలకు బియ్యం రూపంలో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బిపిఎల్ కింద ఉన్న కోటి కుటుంబాలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా నేరవేర్చుతూ ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ కొత్తగా 6 గ్యారెంటీలను అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. అర్హులైన లబ్దిదారులకు రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విభాగాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, మాజీ మంత్రి జేషన్రెడ్డి కీకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, సుభాష్ యాదవ్, రమేష్ బాబు. స్వామిరెడ్డి, గుండ మధు, రఘువీర్ గౌడ్, బొల్లి శేఖర్, జగదీశ్వర్, నర్సన్న, లైశెట్టి విజయ్, రజినీకాంత్, బడుగు రాజేందర్, గిరిధర్, నరేష్, రాజేష్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** నియోజకవర్గం లో 86వేల కార్డు లు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకం గా ఉంటుందని,సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం తో రైతులకు మేలు జరుగుతుందన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి లో దూసుకుపోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, వైద్యాధికారి రవీందర్, మండల పంచాయతీ అధికారి సుష్మా, ఏఈ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నే రాజిరెడ్డి,మండల, నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,శ్రీనివాస్ గౌడ్, ముఖీద్ ,శ్రీనివాస్,అచ్యుత రావు,రాజీరెడ్డి, మోహన్,జక్కుల చంద్రశేఖర్,తిరుపతి గౌడ్,రవీందర్ గౌడ్, గంప ఆనందం, కొల్ల నారాయణ, దాసరి గంగాధర్, జలపతి, తిరుపతి మల్లయ్య, సత్తన్న,కిషన్ రావు,మహేంద్ర బాబు,సురవిజయ్,చంద్ర తేజ,దశరత్,శుక్రూ,అధికారులు, నాయకులు,మహిళలు,రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

**మొదటి పేజీ తరువాయి...** తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైందని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు.బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిం దని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగ రావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### మల్టీపర్పస్ పార్కులో మ్యూజికల్

# ఫౌంటెన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల





**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1 :** కరీంనగర్ నడిబొడ్డున ప్రజలకు ఆహ్లాదకరమైన పార్కు అందించాలన్న ఆలోచనతో.. మల్టీపర్పస్ స్కూల్ పార్కు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో అప్పటి ఎంపీ వినోద్ కుమార్ తాను ఆలోచన చేసి సర్కస్ గ్రౌండ్ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. దానిలో భాగంగానే ప్రజలు ఆహ్లాదమైన వాతావరణం గడిపే విధంగా ఈ పార్కు తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి వాతావరణ అందించాలనే ఉద్దేశంతోనే మానేరు ప్రాజెక్టు కూడా చేపట్టామన్నారు. ఆ ప్రాజెక్టులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అనేక వివిధ అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచన చేశామన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వం తాము చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయడం లేదన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టులను పార్కులను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధుల మంజూరు కు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బస్ శమీ, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల సరిత- అశోక్, గంది మహేష్ దిండిగాల మహేష్, నాంపల్లి శ్రీనివాస్, కచ్చు రవి, ఆలీ , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో మంగళ వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపు రూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మంగళ వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతా వని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాం తర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , దేవస్థానం అద్యక్షులు జక్కు రవీందర్, ధర్మ కర్తలు, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , ప్రదీప్ కుమార్ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ , సంపత్ కుమార్, సిబ్బంది, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబర చుంబితం.. అంజన్న స్మరణం

**-అవధులు దాటిన భక్తి పారవశ్యం**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం మంగళ వారం భక్తి పారశ్యంతో పొంగి పోయింది. క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో చైత్ర శుద్ధ పాడ్యమితో ప్రారంభించి తొమ్మిది రోజులపాటు వసంత నవరాత్రి ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ సాంప్రదా యాచరణలో భాగంగా విచ్చేసిన భక్త, యాత్రిక జనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వనాలతో క్షేత్రం ప్రతిధ్వనించింది. ముఖ్యంగా పావు మండల దీక్షాపరులైన హన్మాన్ భక్తుల భక్తి పారవశ్యం అవధులు దాటి ఆలౌ కిక ఆనందాన్ని ఆస్వాదింప జేసింది. ఉదయా త్పూర్వం నుండే దూర ప్రాంతాల నుండి ప్రయివేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, ప్రధానా లయాల ముందు బారులుతీరి వేచి ఉండి దైవ దర్శనాలు చేసు కున్నారు. విశేషించి దేవస్థానం లోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహి చిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాలధారణం, మంత్రోపదేశాలను పొందారు. ఇది వరకే దీక్ష బూనిన, మంగళవారం దీక్షలు స్వీకరించిన హన్మాన్ దీక్షాపరులైన భక్తులతో ఆంజనేయ ఆలయం కిటకిట లాడింది. ఇటీవలి కాలంలో ధర్మపురి దేవస్థానంలో సాంప్రదాయ రీతిలో హన్మాన్ దీక్షలను స్వీకరిస్తున్న క్రమంలో, పెద్ద సంఖ్యలో భక్తులు 11రోజుల ప్రత్యేక హన్మాన్ పావు మండల దీక్షలను స్వీకరించిన భక్తులు ఉదయాత్పూర్వంనుండి పవిత్ర గోదా వరి నదిలో మంగళ స్నానాలను ఆచరించి, పునీతులై, శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానాంతర్గత ప్రసన్నాంజనేయ ఆలయంముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉన్నారు. భక్తులకు దేవస్థాన ఈఓ పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, అర్చకులు నరసింహ మూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో అంజనీ తనయునికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యవిధి పూజలు, అర్చనలు గావించారు. వంద లాది మంది హన్మాన్ దీక్షాపరులైన భక్తులు ప్రత్యేక దైవ పూజాదులలో భాగస్వాములైనారు.

**శ్రీరామాలయంలో నవరాత్రి పూజలు**

పరమ పవిత్ర గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో నదీ తీరాన వెలసిన అత్యంత ప్రాచీన శ్రీరామాలయంలో చైత్ర శుద్ధ ఉగాది మొదలు కుని, శ్రీరామనవమి వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించ నున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వా భిముఖులైయున్న సీతారామ ఏకశిలా విగ్రహం, ప్రభపై దశావతా రాలు కలిగి, ఛత్రధారిగా భరతుడు, వింజామరవీస్తూ శతృఘ్నుడు,అనంత పద్మనాభస్వామి, వేంకటేశ్వర శివ పంచాయ తనాలతో శోభిల్లుతున్న ప్రాచీన దేవాలయంలో సాంప్రదాయ వేదోక్త రీతిలో ఉదయాత్పూర్వం ఆలయ సంప్రోక్షణ గావించారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు తాడూరి బాలకిష్టయ్య శర్మ, బాలచంద్రశర్మ, బలరామశర్మ, రఘునాథశర్మ, మోహన శర్మ, వామన శర్మ, ఆధ్వర్యంలో వేదవిదులు బల్యపెల్లి ప్రసాద్ శర్మ, మధు మహాదేవ్ శర్మ మంత్రోచ్చాటనల మధ్య అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త షోడశోపచార పూజలు నిర్వహించారు. భక్తులకు దైవాశీస్సులం దించి, తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం బహుభాషా పండితులు, సాహిత్య పరిశోధకులు, విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగన భట్ల నర్సయ్య శర్మ రామాయణ ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు.

# వెల్గటూర్‌లో ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదినం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కత్తిరించి, స్వీట్లు పంచారు.బాణాసంచా పెల్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గో ల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నాయకు లు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 1 :** ఇటీవల మెట్ పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ మరియు డైరెక్టర్లు ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాల శాలువులతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుండావేని ప్రణయ్ గౌడ్ ,పొన్నం శ్రీనివాస్ గౌడ్,గొట్టిపర్తి రాజేందర్ గౌడ్ ,బక్కూరి రమేష్ ,పుల్లచిన్నయ్య గౌడ్, ముంజ సత్య నారాయణ గౌడ్ చిన్న అంజా గౌడ్ సుద్దాల వెంకటి జోగినిపల్లి రాజేశ్వర్ వన్నెల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ యమ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 01 :** పట్టణంలో టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు వారి నివాసంలో అడ్డూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు ఈకార్యక్రమం లో స్టేట్ కిసాన్ సెల్ కోర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా ఫీసర్మెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్తనారాయణ, మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ అందెమారుతీ, కోరుట్ల యూత్ కాంగ్రేస్ వైస్ ప్రెసిడెంట్ వికాస్, జాఫర్, గంగాధర్, శ్రీకాంత్, కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాద పిల్లలకు అండగా ప్రభుత్వ విప్ అడ్లూరి

**-25 వేల ఆర్థికసహాయం, ఉచిత విద్యకు హామీ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 01 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి కి చెందిన అనాదలైన చిన్నారులు బిట్టుకు వర్షిత, అశ్విత్ లకు ధర్మపురిఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ అండగా నిలిచారు.నిరుపేదలైన అనాద చిన్నారుల విషయాన్ని తెలుసుసుకున్న ఆయన జన్మ దినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతోమంగ ళవారం 25 వేల నగదు ఆర్థిక సహాయం అనాథ పిల్లలకు అందించి, ఇద్దరు పిల్లలకు హాస్టల్ వసతితోపాటు, ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలసా ని మల్లేశం గౌడ్,మాజీ సర్పంచు మేరుగు మురళి గౌడ్, నాయకు లు, పూదరి రమేష్,సందీప్ రెడ్డి, పాలజు శ్రీనివాస్, సంజీవ్,మన్నే జితేందర్, శ్రవణ్ రెడ్డి, గెల్లు శ్రీని వాస్, వడుకాపురం రవి, మహేం దర్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 01 :** నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 14 వరకు ప్రభుత్వం పొడిగించిందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు కోరారు. మంగళవారం స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యం పెట్టుకుందని, ఈ పథకానికి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 17 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని, దరఖాస్తు కోసం రేషన్‌కార్డులేని వాళ్లకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరయ్యా యని, వీటి జారీలో సాంకేతికపరమైన ఇబ్బందులతో పాటు సిబ్బంది కొరత వల్ల తహసీల్దార్ కార్యాలయాల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఇలాంటి విషయాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం గడువు పెంచిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలుకొని గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటి కప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని మండల, పురపాలక కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను భట్టి ఆదేశించారన్నారు. ఎంపికైన లబ్దిదారులకు పరిశ్రమల శాఖ ద్వారా అవగాహన కల్పించి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కోరుట్ల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 1 :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే కీలక బాధ్యత అధికారులదేనని, దీనికి వారంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని టిపిసిసి నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఆయన నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం పౌరసరఫరాల సరుకులను పంపిణీ చేయడంలో భాగంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం అర్హులైన లబ్ధిదారులు రేషన్ దుకాణంలో పొందాలన్నారు. అలాగే విధి నిర్వహణలో ఉన్న అధికారుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారెవరైనా తమ దృష్టికి తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమైన ఘట్టమని అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తీర్మానం చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం పై యావత్ తెలంగాణ బిసి లోకం హర్షం వ్యక్తం చేసిందని ఇందుకు కరంచంద్ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించేలా సత్వర చర్యకు ఉపక్రమించాలని కోరారు. ప్రస్తుత వేసవి కాలంలో మునిసిపాలిటీలతోపాటు మండలాలలోని పలు గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు అవరోధాలు ఎదురవుతున్నాయని, నీళ్ల అందించడంలో ఎదురవుతున్న లోపాలను అధికారులు గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, న్యాయవాదులు సురభి అశోక్, పొట్ట రాజేశ్వర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, నాయకులు బర్ల వంశీ, షేర్ రాజు, గొల్ల తిరుపతి, తాండ్ర నర్సయ్య పొన్నాల ఎల్లేష్, తేలు నరేష్, కంతి హరికుమార్ పాపేష్, బండి నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 1 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ పక్కన తీన్ రాస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలను కోవడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామి ఆర్థిక సహాయంతో మంత్రి శ్రీధర్ బాబు తోడ్పాటుతో మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. భారతజాతి గర్వించే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడమంటే అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా దళిత సమాజాన్ని అవమానించడమే అవుతుందన్నారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. రామగుండం రాజీవ్ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి మరో చోట ఏర్పాటు చేసే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు.ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్ ,సామర్ల వేణుగోపాల్, సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 1 :**

గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రెవెల్ల సత్యనారాయణ గౌడ్, కాసారపు అరవింద్ గౌడ్, శనిగారపు మల్లేశం, మాజీ ఉపసర్పంచులు కొండ వెంకటేష్ గౌడ్, హరికిరణ్, ఆవునూరి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, బీసీ సెల్ అధ్యక్షులు గంగాధర్, నాయకులు రాపల్లి గంగన్న, కొండ్ర గంగారెడ్డి, రమణ, గడ్డం తిరుపతి రెడ్డి, దేవర కొండ శ్యామ్, జెరిపోతుల కొమురయ్య, గడప రవి, కంది వెంకటేష్, చిట్యాల శ్రీకాంత్, ఆకుల సుమన్ గౌడ్, ఓరగంటి జాన్, యూత్ అధ్యక్షులు పురంషెట్టి గౌతం, యూత్ ఉపాధ్యక్షులు ఒర్సు విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల శేఖర్, నల్ల విక్రమ్ రెడ్డి, రామడుగు తిరుపతి, నవీన్, దాసరి వెంకటేష్, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో యువకుడు మృతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 1 :** డెంగ్యూ జ్వరంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. చర్లపల్లికి చెందిన లక్కం సాహిత్ కుమార్(22) గత కొన్ని రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. కాగా కరీంనగర్ లోని ఓ ఆసుపత్రి లో చూపించగా..డెంగ్యూ జ్వరం గా నిర్ధారణ అయింది.ఆరోగ్యం విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, బుగ్గారం, ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.అయన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమానులు సుమారు 50మంది రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక అభిమానంతో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై పాట వ్రాయించి ఆయన జన్మదిన సందర్భంగా విడుదల చేయించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నర్సాగౌడ్, యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్, మాజీ సర్పంచులు ఎన్నం కిషన్ రెడ్డి, సత్యనారాయణ రావు, సంతోష్ రావు, మాజీ ఎంపిటిసి రామ గౌడ్, జంగా శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, దేశవేణి శంకర్, కార్యకర్తలు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకంతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

**-టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో మంగళవారం ప్రారంభం అయిన సన్నబియ్యం పంపిణీ పథకం దేశానికి ఆదర్శమని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ ఐలాపూర్ చిన్న మెట్ పల్లి గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, ఇది పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, నాగునూరి గంగాధర్ గౌడ్, రామకృష్ణ, ముక్కెర రాజేష్, గడ్డం హనుమక్క, పద్మ, ఆర్మూర్ గంగాధర్, లక్ష్మతి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బొల్లె నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయం





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయమని మాజీ ఎంపీపీ వాలీబాల్ మాజి ఆటగాడు మల్యాల రామ్ చంద్ర గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. గత రెండు రోజులుగా కొనసాగిన ఇందులో సుమారు పది జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్ లో పాలకుర్తి మండలం లోని భామల నాయక్ తండ జట్టు గెలుపొందగా రన్నరప్ గా కమాన్ పూర్ మండలం లోని పేరాపల్లి జట్టు నిలిచింది. వీరికి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహిం చారు. గెలిచిన జట్టుకు మాజీ ఎంపీపీ పోలేటి మారుతి 5000 రూపాయలను అలాగే రన్నర్ ఆఫ్ జట్టుకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగ్ సత్యం గౌడ్ 3000 రూపాయలను అందజేశారు. సెమీ ఫైనల్ లో ఓడిపోయిన రెండు జట్లకు 2000 రూపాయల చొప్పున అలాగే ఉత్తమ క్రీడాకారులకు 500 చొప్పున సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రంలో చాలా రోజుల తర్వాత వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని దీని నిర్వహించిన సుభాష్ యూత్ క్లబ్ సభ్యులను కొని ఆడారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడలు నిర్వహించి క్రీడాకారులను వెలిక్కి తీయాలని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలిపిదేయంగా పనిచేయాలని కోరారు. అలాగే ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ ఆటగాడు నల్లవెల్లి శంకర్, అలవేన లక్ష్మీరాజ%శీ%, మచ్చగిరి రాము, వెంగలి తిరుపతి, సుభాష్ యూత్ సభ్యులు అధ్యక్షుడు చీదురాల అజయ్,పంజా సాయిరాం గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, నరేష్, పెండ్యాల అమరేశ్వర్, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యవర్గాన్ని అభినందించిన “అల్ఫోర్స్” డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్, సిటీ, ఏప్రిల్, 01 :** వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని మరియు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పాటునందిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎనలేనిదని మరియు వారి ద్వారా సమాజంలో క్రీడాభివృద్ధి జరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులను వివిధ రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దడానికి వారు చేసే అటువంటి కృషి చాలా ప్రశంసనీయ మైనదని కొనియాడుతూ వారికి అన్ని రకాలుగా వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్ లను ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమా విద్య ఉపాధ్యాయులు గిన్నె లక్ష్మణ్,నరసయ్య ,బన్సీలాల్ ,పోతన శ్రీనివాస్,వీరన్న, ఎస్.రమేష్,హరికిషన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికై తమవంతు చేయూత అందిస్తామని మరియు అల్ఫోర్స్ విద్యా సంస్థల లాంటి వారి ప్రోత్సాహంతో కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి వన్నె తెస్తామని చెప్పారు.

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్



**చురకలు విలేఖరి,కరీంనగర్, సిటీ, ఏప్రిల్, 01 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్,ఆర్ఐ లు కనుకరాజ్,వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి,డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 01 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఈరోజు మెట్ పల్లి పట్టణంలో రేషన్ షాప్ లో సన్నబియ్యాన్ని పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కొమిరెడ్డి కరం మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ప్రారంభించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలభిషేకం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాన్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యమ రాజయ్య యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ సేవ దళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ మరియు తాళ్లపల్లి శ్రీనివాస్ పొట్ట రాజేశ్వర్ జాజర్ల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 :** గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ , సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు,, మంగళవారం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఏరియాస్పత్రిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కి స్వీట్స్ తినిపించి, బొకే,అందించి, శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సన్మాన,కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు ,జాతీయ కార్యదర్శి శ్రీ కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,కాంపల్లి సతీష్ సింగరేణి ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులిమోహన్,ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి ఎక్కిరాల రమేష్ గారు, జక్కనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అర్చకుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 01 :** ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, నెలవారి వేతనాలు సక్రమంగా అందించే విధంగా సహకరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం పక్షాన ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ సంఘం ప్రతినిధులతో కలిసి ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు దీనిపై మంత్రిగారు సానుకులంగా స్పందించి త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ జిల్లాల వివిధ మండలాల అర్చక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 01 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డుదారులకు, సన్నబియ్యం ఇస్తానని సిఎం ఎనముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలోనీ రేషన్ షాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి సునీల్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మోటం శ్రీనివాస్, అఖిల్, భాస్కర్, రేషన్ డీలర్లు రామిడి శ్రీనివాస్ ముక్రం తదితరులు ఉన్నారు.

# వార్షిక లక్ష్యం సాధించిన ఓసీ1 ఉద్యోగులకు అభినందనలు

**-గని ఉద్యోగులందరికీ స్పెషల్ ఇన్సెంటివ్‌తో ప్రోత్సాహాన్ని అందించాలి - గడ్డం తిరుపతి యాదవ్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 :** సింగరేణి ఆర్జి1 ఏరియా ఓసి1 గని 2024-25 బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం సాధించినందుకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. సైట్ ఆఫీస్ లో నిర్వహించిన సమావేశంలో మొదట పదవీ విరమణ పొందుతున్న శివనందిగారిని ఘనంగా యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులు సన్మానించారు. వేసవి తాపంకు ఉద్యోగులకు అందించే మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఐఎన్టీయూసీ ఆర్జి3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డితో పాటు పాల్గొన్న కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గనిలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, ఏక్విప్మెంట్ మరమ్మతులతో సతాయించినా, ఫైరు సీముల నుండి బొగ్గు వెలికితీతలో శ్రమించి రక్షణతో కూడిన వార్షిక లక్ష్యం 35 లక్షల కోల్ టార్గెట్ సాధించిన ఓసి ఉద్యోగులం దరికీ అభినందనలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్యాన్ని చేదించిన ఉద్యోగులకు యాజమాన్య పరంగా స్పెషల్ ఇన్సెంటివ్ తో ప్రోత్సాహన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గని ప్రాజెక్టు అధికారి జె.రాజశేఖర్, అధికారులు కోటయ్య, కోట రమేష్, రఘువరణ్, నాయకులు డీటీరావు, ప్రభాకర్ రెడ్డి, హరికిషన్, బుగ్గాజీ, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాల్ని ఆపలేరు

**-సుంకరి సంపత్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 01 :** అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్ మరియు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ లను ఉదయం అరెస్ట్ చేయడం జరిగింది . కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల భూమిని వేలం వేయడం కోసం ప్రయత్నిస్తే దాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వం చేసిన దమన కాండ నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు సిపిఎం పార్టీ ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను నిలువరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యకర్తలను నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన అనేక భూములు ఉన్నాయని వాటిని స్వాధీనపరచుకోవచ్చని అన్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు విద్యనందిస్తున్నటువంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి పరచడం కోసం మేధావులను తీర్చిదిద్దడం కోసం, రీసర్చ్ కోసం ఈ 400 ఎకరాల భూమిని హెచ్.సి.యు కి రిజిస్ట్రేషన్ చేసి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అంతేకానీ యూనివర్సిటీకి భూములు ఉండాలని భూముల పరిరక్షణ కోసం ఆందోళన చేస్తున్న నాయకులు నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే పెట్టిన అక్రమ కేసులని రద్దుచేసి ఈ భూమిని వేలాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్త గా విస్తరిస్తామన హెచ్చరించాచారు.

# గంగులా గ్యాంబ్లింగ్ మానుకో

**-గతంలో మేము త్రాగు నీటికి ధర్నాలు చేసినప్పుడు మీసోయి ఎటుపోయింది**

**-మానేర్ డ్యాంలో జూలై నెల వరకు సరిపోయేంత నీరు ఉంచుతాం**

**-దొడ్డు బియ్యం రీసైకిల్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు సంపాదించిండ్రు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1 :** గతంలో మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్ కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా ఉండి పట్టించుకోని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 తారీఖు వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు. మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్ కు తరలిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు సంపాదించారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ విలేఖరుల సమావేశంలో దన్న సింగ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,దండి రవీందర్,కీర్తి కుమార్,ఆస్తాపురం రమేష్,జూపాక సుదర్శన్,ఉప్పరి అజయ్,సాయిరాం, మాసుం ఖాన్, బషీర్,ఇమామ్, ఆంజనేయులు, యనమల మంజుల,హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఎప్రిల్ 01 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఆటో యూనియన్ ఆద్వర్యంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభమైంది. ఈ ప్రారంబోత్సవ కార్యాక్రమంలో అటో యూనియన్ అధ్యక్షులు భోగ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి , మోహాన్ రెడ్డి, జర్నలిస్ట్ లు ఎదురుగట్ల ముత్తయ్య , కోండ్లేపు జగదీష్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు సంజీవ్ రవీందర్, రమేష్, చెన్ని గోపి, అనుప మల్లయ్య ఆరేటి రాజశేఖర్, బత్తిని శ్రీకాంత్ చెన్ని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ధర్మపురి పట్టణ, మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఉదయం ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో విప్ అడ్లూరి పేరిట అర్చన,ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్థానిక నందీచౌక్ కూడలి వద్ద భారీగా తరలిచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ లు భారీ కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మణ్,జక్కు రవీందర్, జె.సుముఖ్, ఎస్.ప్రసాద్,కస్తూరి శ్రీనివాస్, ఎస్.గణేష్,రఫియోద్దీన్, షబ్బీర్, జి.సాగర్, .లక్ష్మణ్,జి.సత్యనారాయణ,మొగిలి,గాజు రాము,ఏ.మహేందర్,జి.రవీందర్, ఏ.శ్రీనివాస్,ఆర్. సాయి పాల్గొన్నారు.

### రేషన్ బియ్యంలో

# రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలి

**-కేంద్ర ప్రభుత్వం కిలోబియ్యం కోసం రూ. 40 ఖర్చు పెడుతుంది**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1 :**

రేషన్ పంపిణీ విషయంలో వాస్తవాలను దాచిపెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ,కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే , రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు కలిపి , తామే సన్న బియ్యం అందిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, నేతలకు సిగ్గుండాలని , రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్ముంటే రేషన్ బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే బియ్యం రూ.10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవేనన్నారు. రైతుల నుండి సేకరించే బియ్యానికి, సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుందన్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్టు సోకులు పడుతు, ఏదో ఉద్ధరించినట్టు , సాధించినట్టు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. కరోనాకాలం నుండి నేటి వరకు ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందించి అండగా నిలుస్తుందన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించేది కేంద్రం అయితే, రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో వెంటనే ఏర్పాటు చేయాలని గత పదకొండు సంవత్సరాలుగా భూమి పూజతోనే సరిపెట్టుకోవడం సబబుగా లేదని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మంగళవారం జరిగిన మాదిగ సంఘాల సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదిన దేశ వ్యాప్తంగా అధికారికంగా జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. గత పదకొండు సంవత్సరాల క్రితమే జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి చౌరస్తాలో విగ్రహం ఏర్పాటుకు అధికారికంగా భూమి పూజ చేశారని, మున్సిపల్ పాలక పక్షం సైతం ఏకగ్రీవ తీర్మానం చేసిందని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం తీసుకవచ్చి రోజులు గడుస్తూ మూలన మగ్గుతున్న దాన్ని నెలకొల్పడంలో చలనం లేదని ఇకనైనా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని విగ్రహ ఏర్పాటులో అడ్డుతగులుతున్న అక్కడి ప్రాంత వాసులను సమన్వయం చేసి ఈనెల 5న జరగబోయే జయంతోత్సవాలకు విగ్రహం నెలకొల్పాలని అక్కడే జయంతి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జయంతోత్సవాల కమిటీ ప్రతినిధులు నక్క విజయ్, బొల్లి శేఖర్, బెజ్జెంకి సతీష్, బంగారు దీపక్, దుమాల రాజ్ కుమార్, బొనగిరి దేవయ్య , బొల్లే గంగారాం, బొల్లంపల్లి సంపత్ కుమార్, కొంగర పవన్, గజ్జెల రాజు, నక్క రమేష్,ముదిగం రాజేందర్, దాసరి సతీష్, బొనగిరి నారాయణ, పూదరి శోభన్ మాజీ ఎం పి పిలు దర రమేష్ బాబు, మకిల్ ఇజ్రాయిల్ నాయకులు ఎస్ రాజయ్య, బి.రాజ్ కుమార్, నక్క గంగాధర్, దుమాల గంగారాం, బదుగు రాజేందర్, సంగెపు ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆసక్తి కలిగిన పేద విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోంది.ఆర్థికంగా ఉన్నవారితో సమానంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల విదేశీ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవడానికి వీలుగా సర్కారు అవకాశాలు కల్పిస్తున్నదని తెలంగాణ విద్యార్థుల పోషక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం తెలిపారు. ప్రస్తుతం ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఇతర విద్యార్థులకు త్వరలో తేదీలు ఖరారు కానున్నాయి.ఏయే దేశాల్లో...: మెడిసిన్, ఇంజనీరింగ్,మేనేజ్మెంట్,సైన్స్,వ్యవసాయం,నర్సింగ్,సోషల్ సైన్స్ విభాగాల్లో పి.జీ,పి.హెచ్.డి.కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉంది.అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్,కెనడా,సింగపూర్,జర్మనీ,న్యూజిలాండ్,జపాన్,ఫ్రాన్స్,దేశాల్లో విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరే వీలుంటుంది. లిఇవి జత చేయాలి: పదో తరగతి, ఇంటర్,డిగ్రీ, బి.టెక్.ధ్రువ పత్రాలు ,పాస్పోర్ట్ వీసాలు జత చేయాలి. యూనివర్సిటీ అనుమతి పొందిన ఎఫ్ 1 కాపీ,జీ.ఆర్.ఈ.జీ.మాట్ , టోఫెల్, ఐ.ఈ.ఎల్.టీ.ఎస్.బ్యాంకు ఖాతా వంటివి జత చేసి సమర్పించాల్సి ఉంటుందని హరి అశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం వివరించారు.

# సమాజ సేవలో ముందుంటున్న విద్యుత్ ఉద్యోగులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1:** సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలో నూ ముందుంటున్నారని జగిత్యాల సర్కిల్ సూపెరింటెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి సమర్థవంతంగా నిర్వహిస్తున్న శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమ స్వచ్ఛం సంస్థకు రూ. 20000 ఆర్థిక విరాళాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి నెల ఈ విరాళం వారి ఖాతాకు నేరుగా జమ చేయుట ద్వారా మానసిక వికలాంగులకు,వృద్ధులకు,అనాథలకు, వితంతువులకు మొదలగువారికి చేతనైన సహాయం అందిస్తున్నామన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. ప్రతి నెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం అందుతున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అందిస్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటువంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. తమ వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయత్నం, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు.

# ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఏప్రిల్ 1 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపును మంగళవారం ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా టికెట్ల ద్వారా రూ.39,050, హుండీ ద్వారా రూ.11947, మిశ్రమ వెండి 10 గ్రాములు వచ్చినట్లు దేవాదాయ సిబ్బంది తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో సిబ్బంది కల్వకుంట్ల అనిల్, రాజేందర్, కేశవ్, గంగమ్మ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 1 :** నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మెట్పల్లి పట్టణంలోని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రేషన్ దుకాణంలో నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాన్లు, నాయకులు యామ రాజయ్య, జెట్టి లక్ష్మణ్, నాయిని సురేష్, పెంట ప్రణయ్, తాళ్లపల్లి శ్రీనివాస్, పొట్ట రాజేశ్వర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ ధర్నాకు

## తరలిన బిసి సంఘ నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** బిసి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఏప్రిల్ 2న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే బిసిల పోరు గర్జన మహా ధర్నా కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో జరుగబోయే బిసిల మహా ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో బిసి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు గురిజెల రాజారెడ్డి, దేశెట్టి జీవన్, కోల నారాయణ, సంగు ప్రతాప్, బుస్స రవి, రాచకొండ పురుషోత్తం, నాలువాల సురేష్, బింగి నరేష్, పులి రాజాం,కసుల గంగారెడ్డి, పెండెం గంగాధర్, సదుల ప్రభాకర్, జయశ్రీ, మేళ్ళ గంగన్న, తదితరులున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన అలవాల గంగాధర్ సరోజ దంపతులు మృతి చెందగా వారి పిల్లలకు రూ.5వేల ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మండే చిన్న ముత్తయ్య మృతి చెందగా వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గంగ నర్సయ్య, లక్ష్మి, గంగు, ఏదన్న, ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 1 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి పట్టణ. మండలానికి చెందిన 106 లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.25,47,500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం గ్రామంలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు మంగళవారం సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా నాగశెట్టి స్వామి అలియాస్ సన్నీ అనే యువకుడు గంజాయితో పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి 130 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ వినోద్ కుమార్ ,రమేష్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి

**-జగిత్యాల నలువైపుల శరవేగంగా విస్తరిస్తుంది**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని, జగిత్యాల నలువైపుల శరవేగంగా విస్తరిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మోతె పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ హాయంలో గతంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టులో భాగంగా జగిత్యా లలో 300 ఎకరాల కాడా ఏర్పాటు చేశారన్నారు. 1973-74 చల్లల్లో వాలంతరీ కేంద్రం, 1980లో పొలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపనకు బీజం పడిందన్నారు. జగిత్యాల పట్టణం లోని 14 జోన్లలో 121 సర్వే నంబర్లను మార్పు చేశామని, దీంతో పట్టణంలోని పలువార్డుల్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు వస్తున్నాయన్నారు. కాంక్రీట్ జంగిల్గా మారిన జగిత్యాలను పరిసర గ్రామాలను కలుపుకొని పట్టణ విస్తరించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్టు 4520 డబుల్ బెడ్రూం ఇండ్ల ఇందిరమ్మ కాలనీని, మల్యాల మండలం నూకపెల్లి, నర్సింగాపూర్లోని 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ పరిధిలోకి కలపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, క్యాబినెట్, అసెంబ్లీలో తీర్మాణం చేసి గవర్నర్ ఆమోద ముద్ర కోసం వేచి చూస్తున్నామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కోసం ఎస్కె కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సర్వే పూర్తి అయిందని, రూ.350 కోట్లకు పైగా నిధులతో అధికారులు డిపిఆర్ సిద్ధం చేశారన్నారు. ప్రణాళిక ప్రకారం జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు నష్టం జరగకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో రైతులకు ఏలాంటి నష్టం జరగదన్నారు. అమృత్ పథకంలో మూడేళ్లలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గోలి శ్రీనివాస్, క్యాదాసు నాగయ్య, పద్మావతి పదన్, మల్లవ్వ తిరుమలయ్య, కూసరి అనిల్, కొలగాని సత్యం, శ్రీనివాస్, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, కోటేశ్వర్రావు, శ్రీరాం భిక్షపతి, వెంకటేష్, శ్రీకాంత్, గట్టు రాజు, మార రవిశంకర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్, మానకొండూరు పోలీసుస్టేషన్లను తనిఖీ చేసిన సి.పి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1 :**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్, మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లా డారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్లో పొందుపరచాలన్నారు.పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.మానకొం డూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధుల ను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మరియు మానకొం డూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన పండగల సన్న బియ్యం పంపిణీ

**-అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**
**-సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 1 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి, ఇందుర్తి, నవాబుపేట,తదితర గ్రామాల్లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురు మామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ లు కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియాన్ని పేదవారు తినాలనే మహోన్నత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు ప్రారంభించిందని తెలిపారు.పేదలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు,పేద ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సన్నబియ్యాన్ని రేషన్ షాప్ నుండి తీసుకెళ్లి తినాలని పిలుపు నిచ్చారు.రేషన్ షాపుల్లో డీలర్లు సమయ పాలన పాటిస్తూ రేషన్ కార్డుదారులం దరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని, ఎవరికి కూడా దొడ్డు బియ్యం పంపిణీ చేయకూడదని,రేషన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తహసిల్దార్ రమేష్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరశురాములు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,చింతపుల నరేందర్ పటేల్,ఎనగందుల లక్ష్మణ్,వంగ కనకయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీమూర్తి రమేష్,ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే సురేష్,మహమ్మద్ బాబు మియా, రాజేందర్,పోటు మల్లారెడ్డి, జిల్లెల్ల రమేష్, గందె రాజయ్య, వెంకటేశం గౌడ్,శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం



**-సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించిన మంత్రి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 :** రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వ రులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

